# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 04 జూలై, 2019.**

**శ్రీయుత జగన్మోహన్ రెడ్డి గారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**అమరావతి.**

సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.మధు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. **– జె.ప్రభాకర్**

**ఆర్యా!**

**విషయం : జడ్.పి.హెచ్.ఎస్. స్కూల్, రేవేంద్రపాడు ప్రభుత్వ పాఠశాలకు తక్షణం టాయిలెట్స్ నిర్మించాలని కోరుతూ....**

దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు జడ్.పి.హెచ్.ఎస్.స్కూల్‌ను సందర్శించాను. ఈ స్కూల్‌లో 742 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో ఎస్.సి., ఎస్.టి.లు 383 మంది, ముస్లిం మైనారిటీలు 112 మంది ఉన్నారు. ఈ స్కూల్‌లో ఉన్న విద్యార్థులకు మరొక మూడు క్లాసు రూములు కావలసి ఉంది. 347 మంది ఆడ పిల్లలు ఉన్న ఈ స్కూల్‌లో టాయిలెట్స్ లేవు. అలాగే 395 మందిగా ఉన్న బాలురు కూడా యూరినల్స్‌కు ఆరుబయటకు పోతున్నారు. ఇది తీవ్రమైన సమస్యగా ఉంది. 6 మరుగుదొడ్లు ఉంటే ప్రభుత్వం ఇచ్చే రు.2,000లకు తోడు మరో రు.3,000 కావాలని కోరుతున్నందున స్కావెంజర్ లేదు. వాచ్‌మెన్ రు.2,600ల జీతంతో 7 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. టీచర్ వేకెన్సీలు 4 ఉన్నాయి. తెలుగు, హిందీ, సోషల్, మ్యాథ్స్ సబ్జెక్టులకు టీచర్లు అవసరం. జూనియర్ అసిస్టెంట్ ఈ స్కూల్ నుండి పంచాయితీ రాజ్ కమిషనరేట్, విజయవాడకు డిప్యుటేషన్ మీద 2 సంవత్సరాల క్రిందట వెళ్ళాడు. 100 సంవత్సరాలనాడు నిర్మించిన పెంకుల 6 క్లాసు రూములు కురుస్తున్నాయి. పెంకులు తీసి మళ్ళీ కప్పాలి. 1946లో నిర్మించిన ఆర్.సి.సి. భవనం ఆరు గదులతో ఉంది. రెండు గదులు పూర్తిగా లీక్ అవుతున్నాయి. తక్షణం రిపేర్లు చేయించాలి. ఈ స్కూలు ప్రహరీ గోడ వెనుక భాగం కొంతమంది దాతలు గత సంవత్సరం నిర్మించారు. అలాగే మరొక దాత ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ బిల్డింగ్ ముందు భాగం కాంపౌండ్ వాల్ లేదు. సుమారు 10, 15 సంవత్సరాల నుండి ఈ బిల్డింగ్‌కి రంగులు వేయలేదు. తక్షణం ఆడపిల్లలకు టాయిలెట్స్ నిర్మించడం ముఖ్యం. కావున వెంటనే ఈ మరమ్మత్తులకు తగు చర్యలు చేపట్టాలని తమరిని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి